# PRTU

## PROGRESSIVE RECOGNISED TEACHERS' UNION, A.P.

### ఉపాధ్యాయుల బదిలీలు 2015 - మార్గదర్శకాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచుస్తూన్న బదిలీల కౌన్సిలింగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.63 విద్య తేది:31-8-2015, జి.ఓ.నెం. 66 విద్య తేది 2-9-2015 మరియు డి.యస్.సి. ఆర్.సి. నెం.25 తేది 3-9-2015 ద్వారా మార్గదర్శకాలు విడుదల చేసింది. వెబ్ కౌన్సిలింగ్ ఈ మార్గదర్శకాలలో ఒక ప్రత్యేకత. ప్రత్యక్ష కౌన్సిలింగ్‌కు సుపరిచుతులైన ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ ఒక నూతన ప్రక్రియ. ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ వర్గాలలో ఎవరికీ లేని ఈ తరహా కౌన్సిలింగ్ ఉపాధ్యాయులకు ప్రవేశపెట్టడం మన అందరికి గర్వకారణం. ఉపాధ్యాయులందరు అప్రమత్తులై మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొనినపుడే మన సాధించుకున్న వెబ్‌కౌన్సిలింగ్ సార్ధకం అవుతుంది.

ఈ ఉత్తర్వులోని నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల (బదిలీ ల క్రమబద్ధీకరణ)నిబంధనలు 2015తో పిలువబడుతాయి. ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ,జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో పనిచేయు గ్రేడ్-2 ప్రధాన ఉపాధ్యాయులందరికి వర్తిస్తాయి.

**బదిలీ కమిటీలు (రూల్ నెం. 17) :**

వెబ్‌కౌన్సిలింగ్ అయినప్పటికి ఈ బదిలీలకు సంబంధించి యాజమాన్య వారిగా జోనల్ మరియు జిల్లా పరిధిలో బదిలీల నిర్వహణ కొరకు ఈ క్రింది విధంగా కమిటీలు ఏర్పాటు చేయబడయి.

**ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు:**

1. D.S.C. నామినేట్ చేసిన సీనియర్ అధికారి ఛైర్మన్‌గా, ఆర్.జె.డి. - సభ్య కార్యదర్శిగా , డి.ఇ.ఓ. - సభ్యులుగా గల త్రిసభ్య కమిటీ నిర్వహిస్తుంది. సంబంధిత ఆర్.జె.డి. వారు బదిలీ ఉత్తర్వులను జారీ చేస్తారు.

**జి.ప. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు:**

1. జిల్లా పరిషత్ ఛైర్మన్/స్పెషల్ ఆఫీసర్ - ఛైర్మన్, కలెక్టర్/ జాయింట్ కలెక్టర్ - సభ్యులు, ఆర్.జె.డి. లేదా వారి నామినీ - సభ్యకార్యదర్శి, జి.ప. ముఖ్య కార్యనిర్వహణాధికారి- సభ్యులుగా ఉంటారు. సంబంధిత ఆర్.జె.డి వారు బదిలీ ఉత్తర్వులను జారీ చేస్తారు.

**ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు:**

కలెక్టర్ జాయింట్ కలెక్టర్ - ఛైర్మన్, జి.ప.సి.ఇ.ఓ. - సభ్యులు, డి.ఇ.ఓ.- సభ్య కార్యదర్శిగా గల కమిటీ బదిలీలను నిర్వహిస్తుంది.డి.ఇ.ఓ బదిలీల ఉత్తర్వులు జారీచేస్తారు.

**జి.ప. ఉన్నత పాఠశాలల మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులకు:**

జి.ప. ఛైర్మన్/ స్పెషల్ ఆఫీసర్ - ఛైర్మన్, కలెక్టర్ జాయింట్ కలెక్టర్ - సభ్యులు, జి.ప.సి.ఇ.ఓ - సభ్యులు, డి.ఇ.ఓ - సభ్య కార్యదర్శిగా గల కమిటీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు బదిలీలను నిర్వహిస్తుంది. సంబంధిత డి.ఇ.ఓ. బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తారు.

**బదిలీ ఉత్తర్వులు (రూల్ నెం. 18) :**

1. వ్యక్తిగత ఉత్తర్వులు ఇవ్వరు, కేడర్‌లో బదిలీ అయిన మొత్తం ఉపాధ్యాయులకు ఒకే ఉత్తర్వులు మెన్‌జెమెంట్‌వారిగా ఇవ్వాలి.
2. తప్పనిసరిగా బదిలీ కావలసిన వారు దరఖాస్తు చేసుకొనకపోతే మిగిలి పోయిన ఖాళీలలో కేటాయిస్తారు.
3. ఒక గ్రామంలో 8 సం॥లు పనిచేసిన వారిని తిరిగి అదే గ్రామంలోని వేరొక పాఠశాలలోనికి బదిలీ చేయరాదు.
4. ఒకసారి బదిలీ ఉత్తర్వులు జారీ చేసి తరువాత తిరిగి సమీక్షించే అధికారం ఆ కమిటీకి లేదు.

**రిలీవ్ ఆగుట (రూల్ నెం. 19) :**

1. ఉత్తర్వులు అందిన 7 రోజులలోగా రిలీవ్ అయి కొత్త పాఠశాలలో చేరవలెను.
2. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులలో 50% మందిని మాత్రమే (substitute వచ్చే వరకు) రిలీవ్ చేస్తారు. సీనియర్ టీచర్లను ముందుగా రిలీవ్ చేయవలెను. (సబ్జెక్టు , కేడర్ వారీగా)

**ఉదా:** 1. ఒక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉండి బదిలీ అయితే రిలీవ్ చేయరాదు.

2. ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి ఇద్దరూ బదిలీ అయితే జూనియర్‌ను రిలీవ్ చేయరాదు.
3. ముగ్గురు ఉపాధ్యాయులు ఉండి. ముగ్గురూ బదిలీ అయితే ఇద్దరు జూనియర్లను రిలీవ్ చేయరాదు.
4. ఐదుగురు ఉపాధ్యాయులు ఉండి, ఐదుగురు బదిలీ అయితే ఇద్దరు జూనియర్లను రిలీవ్ చేయరాదు. అలాగే 11మంది ఉన్న పాఠశాలలో 11మంది బదిలీ జరిగితే ఐదుగురి సినియర్లను మాత్రమే రిలీవ్ చేస్తారు. substitute వచ్చిన తరువాత మాత్రమే మిగిలిన వారిని నూతన పాఠశాలలో చేరుటకు రిలీవ్ చేస్తారు.

**బదిలీల పై అపీలు చేసుకొనుట (రూల్ నెం. 20) :**

1. జిల్లా విద్యాశాఖాధికారి చేసిన బదిలీలపై అభ్యంతరాల అపీలును ఆర్.జె.డి.కి చేయాలి. ఆర్.జె.డి.గారికి వ్యతిరేకంగా అపీలను కమిషన్, పాఠశాల విద్య వారికి అపీలు చేయాలి - 10 రోజులలోగానే అపీలు చేయాలి.
2. ఈ అపీళ్ళను 15 రోజులలోగా పరిష్కరించాలి.
3. ఉపాధ్యాయులు న్యాయ స్థానాలకు వెళ్ళే ముందు నిబంధనల ప్రకారం పై అధికారులకు అపీలు చేసుకోవాలి.

**పునఃసమీక్ష (రూల్ నెం. 21) :**

ఏ అంశంపైన అయినా పునఃపరిశీలించి. సమీక్షించే అధికారం కమిషనర్, పాఠశాల విద్య వారికి ఉంటుంది. ఉత్తర్వులు మార్పుచేసే, రద్దు చేసే అధికారం కూడా కమిషనర్‌గారి ఉంటుంది.

**తప్పుడు సమాచారం ఇస్తే (రూల్ నెం. 22) :**

తప్పుడు సమాచారం, తప్పుడు ధృవ పత్రాలు ఇచ్చిన ఉపాధ్యాయులు, అధికారులపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాక చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయి.

**బదిలీలకు అర్హతలు (రూల్ నెం. 5) :**

1. ఎ) ఒక పాఠశాలలో 31-8-2015 నాటికి 8 సం॥ల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులు, 5సం॥ సర్వీసు పూర్తి చేసిన గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, తప్పనిసరిగా బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలి.

   బి) బాలికా పాఠశాలలో పనిచేస్తున్న 50 సం॥ల వయస్సు కంటే తక్కువ వయస్సు ఉన్నవారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలి.
2. బాలికా పాఠశాలలకు మహిళలు అందుబాటులేని పక్షంలో 50సం॥ వయస్సు దాటిన పురుషులను నియమించవచ్చు.
3. 1-8-2015నాటికి ఒక పాఠశాలలో రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.
4. హేతుబద్ధీకరణ ద్వారా కదలవలసినవారు సర్వీసుతో నిమిత్తం లేకుండా బదిలీకి దరఖాస్తు చేయవచ్చును.
5. N.C.C. అధికారిగా 8సం॥ సర్వీసు పూర్తి చేసిన తరువాత N.C.C. యూనిట్ ఉన్న పాఠశాలకు బదిలీ చేయాలి. సాధ్యం కాకపోతే వారికి వేరే పాఠశాలలకు బదిలీ చేయాలి. అక్కడ N.C.C.యూనిట్ ప్రారంభించాలి.
6. ఒకే మేనేజ్‌మెంట్ లోపల మరియు మైదాన ప్రాంతంవారు ఆ ప్రాంతంలోనికి, ఏజెన్సి ప్రాంతంవారు ఆ ప్రాంతంలోనికి మాత్రమే బదిలీలు జరుగుతాయి.
7. ఉర్దూ ప్రధమ భాషగా లేదా ఉర్దూ ప్రధాన సబ్జెక్టుగా చదివిన వారిని ఉర్దూ మీడియం పాఠశాలల్లో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**కామన్ ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ (రూల్ నెం. 6) :**

1. ఎ) ప్రసుత్తం పనిచేస్తున్న పాఠశాల సర్వీసు ది.31-8-2015 నాటికి పూర్తయిన ప్రతి సంవత్సరమునకు కేటగిరి 4 అయితే -5 పాయింట్లు, కేటగిరి 3 అయితే -3 పాయింట్లు, కేటగిరి 2 అయితే -2 పాయింట్లు, కేటగిరి 1 అయితే -1 పాయింటు.

   బి) కేటగిరి 1 - 20% అంతకంటే ఎక్కువ హెచ్.ఆర్.ఎ. ఉండాలి.
   కేటగిరి 2 - 14.5% హెచ్.ఆర్.ఎ. ఉన్నవి.
   కేటగిరి 3 - 12% హెచ్.ఆర్.ఎ. ఉన్నవి.
   కేటగిరి 4 - 12% హెచ్.ఆర్.ఎ. ఉండి, అన్ని వాతావరణాలలోను ప్రయాణించుటకు అనువైన రోడ్డు మార్గం లేని గ్రామాలు.

   సి) పంచాయితీరాజ్ శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీర్‌గారిని సంప్రదించి, జిల్లా కలెక్టర్‌గారు కేటగిరి 4 గ్రామాల జాబితాను ప్రచురిస్తారు.

   డి) గత 8 సం॥లలో వేరువేరు క్యాటగిరి ప్రదేశాలలో పనిచేస్తే ఆ కాలనికి అనుగుణముగా క్యాటగిరి పాయింట్లు వస్తాయి.
2. 31-8-2015నాటికి అన్ని కేటగిరిలలోను పూర్తిచేసిన మొత్తం సర్వీసుకు, ప్రతి సంవత్సరానికి 0.5 పాయింట్లు.
3. **ప్రతిభ ఆధారిత పాయింట్లు (రూల్ నెం. 6(ఎ) :**

   జాతీయ, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందినవారు - 5 పాయింట్లు
4. **పాఠశాల ప్రతిభ (ఇన్‌స్టిట్యూషన్ రిలెటెడ్ పర్‌ఫామెన్స్) (రూల్ నెం. 6(బి) :**

   ఎ) గత సంవత్సరం కంటె 10 నుండి 20% ఎన్‌రోల్ మెంట్ పెంపుదల చైల్డ్ ఇన్‌ఫో అధారంగా -2 పాయింట్లు (గత 2 విద్యా సంవత్సరములలో)

   బి) విద్యార్ధుల సగటు హాజరు 95% కంటె ఎక్కువ అయితే -2పాయింట్లు
   90-95% ఉంటే -1పాయింట్ (గత 2 విద్యా సంవత్సరములలో)

   సి) 100% తరగతి మార్పు - ప్రభుత్వ పాఠశాలలలో చేరితే (5 నుండి 6, 7 నుండి 8, 8 నుండి 9 తరగతులకు) -3పాయింట్లు (గత 2 విద్యా సంవత్సరములలో)

   డి) 3, 5, 8 తరగతలు సాధించిన గ్రేడ్ల ఆధారంగా - 80% కంటె ఎక్కువ ఉండి. ఎ మరియు ఎ+ ఉంటే -2పాయింట్లు 70 నుండి 79.99% మందికి బి+ ఉంటే -1పాయింట్ (గత 2 విద్యా సంవత్సరములలో)

   ఇ) పదవ తరగతి పరీక్ష ఫలితం 95-100% ఉంటే- 2పాయింట్లు
   90 నుండి 94.99% ఉంటే -1పాయింట్ (గత 2 విద్యా సంవత్సరములలో)

**వ్యక్తిగత ప్రతిభ ఆధారిత పాయింట్లు (రూల్ నెం. 6(సి) :**

ఎ) ప్రస్తుత క్యాడర్‌లో గత 2 సం॥లలో ఉపాధ్యాయుని హాజరు మొత్తం పనిదినాలలో 95% పైన ఉంటే -3 పాయింట్లు, 90-94.99% ఉంటే -2 పాయింట్లు

బి) ఉపాధ్యాయుని పిల్లలు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ/ఎయిడెడ్ పాఠశాలలో/

PRTU

చదువుకుంటే (భార్య భర్తలిరువురు ఉపాధ్యాయులైతే ఒకరికే లభిస్తాయి) -2 పాయింట్లు

సి) పాఠశాలకు నిధులు/వస్తుసామగ్రి విరాళాలు సేకరిస్తే (గత 2సం.లో) 3 లక్షల వరకు -3 పాయింట్లు, 2 లక్షల నుండి 2.99 లక్షలు -2 పాయింట్లు 1 లక్ష నుండి 1.99 లక్షల వరకు -1పాయింట్

డి) 10వ తరగతి సంబంధిత సబ్జెక్టులో 100% ఫలితాలు సాధిస్తే-3పాయింట్లు 95% కంటె ఎక్కువైతే -2 పాయింట్లు

ఇ) కవిత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో జిల్లా, రాష్ట్రస్థాయిలలో విద్యార్థులు పాల్గొంటే ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు ఇద్దరికి -1పాయింట్

ఎఫ్) జాతీయస్థాయి క్రీడలకు-3, రాష్ట్రస్థాయి క్రీడలకు-2 పాయింట్లు, జిల్లాస్థాయి క్రీడలకు -1పాయింట్ చొప్పున పి.ఇటి & హెచ్.ఎం.లకు

జి) కేటగిరి 4 ప్రాంతంలో పనిచేస్తూ గ్రామాలలోనే నివసించే ఉపాధ్యాయులకు -2 పాయింట్లు

హెచ్) పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తే -2పాయింట్లు

(పై పాయింట్లన్నీ గత రెండు సంవత్సరాలకు సంబంధించి ఉన్నపుడే)

**స్పెషల్/ఎక్స్ట్రా పాయింట్లు (రూల్ నెం. 7) :**

1. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల జిల్లా/రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు-10పాయింట్లు
2. అవివాహితలైన మహిళలకు-10పాయింట్లు (ఉపాధ్యాయులకు 8సం॥లకు, హెచ్.యమ్‌లకు 5 సం॥లు ఒక్కసారి)
3. భార్యలేక భర్త రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థల, పబ్లిక్ రంగసంస్థల, ఎయిడెడ్ ఉద్యోగులు అయి, వారికి దగ్గర పాఠశాలకు వెళ్ళుటకు -10 పాయింట్లు (ఉపాధ్యాయులకు 8సం॥లకు, హెచ్.యమ్‌లకు 5 సం॥లు ఒక్కసారి)
4. N.C.C. అధికారులు ఒక పాఠశాలలో 8 సం॥ల సర్వీసు పూర్తిచేస్తే-10పాయింట్లు
5. ఇంగ్లీష్ మాధ్యమం బోధించుటకు, ఆంగ్ల మాధ్యమ పాఠశాలలకు వెళ్ళుటకు అంగీకరించిన వారికి-05 పాయింట్లు (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)
6. గణిత ఉపాధ్యాయునిగా మారుటకు అంగీకరించిన పి.ఎస్. ఉపాధ్యాయులకు-05 పాయింట్లు (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)
7. కేటగిరి-4 ప్రాంతాలలోని పాఠశాలలో పనిచేయుటకు ఆసక్తి చూపిన వారికి -05 పాయింట్లు (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)

**రేషనలైజేషన్ పాయింట్లు (రూల్ నెం. 8) :**

8 సం॥ల పాఠశాల సర్వీసు నిండకుండా రేషనలైజేషన్‌లో నిర్బంధ బదిలీ పొందువారికి 10పాయింట్లు

**పాయింట్లు సమానంగా వచ్చినపుడు (రూల్ నెం. 9) :**

ఎ) అంగవైకల్యం 40% కంటె ఎక్కువ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

బి) కెడర్‌లో సీనియర్‌కు ప్రాధాన్యత

సి) పై రెండూ సమానమైతే పుట్టిన తేది ప్రకారం పెద్ద వారికి.

**మైనస్ పాయింట్లు (రూల్ నెం. 10) :**

ఎ) క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నా వారికి

1. మేజర్ పెనాల్టీ పొందిన వారికి (-5) పాయింట్లు (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)

2. మైనర్ పెనాల్టీ పొందిన వారికి (-3) పాయింట్లు (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)

బి) 10వ తరగతిలో 30% కంటె తక్కువ శాతం వచ్చిన వారికి (-5) పాయింట్లు (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)

సి) 10వ తరగతిలో 30% కంటె తక్కువ వస్తే సంబంధిత ఉపాధ్యాయునికి మరియు ప్రధానోపాధ్యాయునికి (-5) పాయింట్లు

**ప్రాధాన్యతా కేటగిరీలు (8సం॥లకు ఒక్కసారి మాత్రమే) (రూల్ నెం. 11) :**

ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్ల జాబితా ఈ క్రింది ప్రాధాన్యత క్రమంలో మేనేజ్‌మెంట్, మరియు కెడర్‌వారిగా విడి విడిగా ఉండును.

ఎ) అంగవైకల్యం 70% కంటె ఎక్కువ ఉన్నవారు, (ఆర్థో/దృష్టిలోపం/వినికిడి లోపం).

బి) వితంతువులు

సి) విడాకులు పొందిన వారు.

డి) కాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, స్టంట్‌లతో సహా, న్యూరోసర్జరీ, బోన్ టి.బి., మూత్రపిండాల మార్పిడి/డయాలసిస్, వెన్నుపాము సర్జరీ (Spinalchord plates diseases), రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోవుట మొదలైన వ్యాధులు కలవారు.

ఇ) దరఖాస్తుదారుని ఆధారితులలో తల్లి, తండ్రి, పిల్లలు మరియు భార్య/భర్త ఎవరైనా మానసిన వికలాంగులయితే.

ఎఫ్) పుట్టుకతో గుండెలో రంధ్రంతో జన్మించిన పిల్లలున్న తల్లిదండ్రులకు

జి) Juvenile Diabetes బాల్య మధుమేహంతో బాధపడే పిల్లలున్న వారికి

హెచ్) ఆంగ్ల మాధ్యమాన్ని కోరుకున్న వారికి ప్రత్యేక శిక్షణ నిమిత్తము భవిష్యత్‌లో అవసరమైనపుడు అవసరం మేరకు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలకు, ఆంగ్ల మాధ్యమ బోధనకు నియమించుటం జరుగుతుంది. వీరిని భవిష్యత్తులో ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులుగా పరిగణిస్తారు. (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)

ఐ) గణిత ఉపాధ్యాయులుగా కోరుకున్న పి.ఎస్. వారు (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)

జె) ఇతరులు.

**గమనిక :**

1. పై A,D,E,Fలకు సంబంధించిన ప్రాధాన్యతలు పొందగోరు వారు జిల్లా మెడికల్ బోర్డు/రాష్ట్ర మెడికల్ బోర్డు జారీ చేసిన ధృవ పత్రం జతపరచవలెను.దీని కొరకు హెచ్.యమ్. / యమ్.ఇ.ఓ గారి ద్వారా జిల్లా మెడికల్ బోర్డుకు సెప్టెంబర్ 7,8,9 తేదిలలో దరఖాస్తు చేసుకోవాలి. అదేరోజు సర్టిఫికేట్ ఇవ్వబడును.
2. PH ఉపాధ్యాయులు, PH కోటాలో ఉద్యోగానికి ఎంపికయినట్లయితే వారి సర్వీసు రిజిష్టర్‌లో సంబంధిత నమోదు ఉంటే వారు మెడికల్ బోర్డుచే నూతనముగా ధృవపత్రం తీసుకోనవసరంలేదు.
3. పై ప్రాధాన్యతలను లేదా స్పెషల్ పాయింట్లు 8 సంవత్సరాలలో ఒకసారి మాత్రమే వినియోగించుకోవలెను.
4. గతంలో ప్రాధాన్యత కేటగిరిలో, లేదా స్పెషల్ పాయింట్లు 8 సంవత్సరాలలోపుగా పొంది, రేషనలైజేషన్‌లో బదిలీ కావలసి వస్తే వారికి మరల ఆ బెనిఫిట్స్ లభిస్తాయి.

**ఖాళీల ప్రకటన (రూల్ నెం. 12) :**

ఎ) 1. ప్రస్తుతం ఖాళీగా ఉన్నవి( సెలవులో ఉన్నవి చూపరాదు) 2. రేషనలైజేషన్ ఫలితంగా వచ్చిన ఖాళీలు.3. తప్పనిసరిగా బదిలీ కావలసిన వారి ఖాళీలు.

4. వెబ్ కౌన్సిలింగ్‌లో ఉత్పన్నమయిన ఖాళీలు.

బి) ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తికి ప్రకారం ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో రేషలైజషన్‌లో అవసమని గుర్తించిన పాఠశాలలోని ఖాళీలు.

సి) రేషనలైజేషన్ పూర్తి చేసిన తరువాతనే అధికారులు ఖాళీలను ప్రకటించవలెను.

**వెబ్ కౌన్సిలింగ్ విధానం (రూల్ నెం. 14) :**

ఉపాధ్యాయుల బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ (cse.ap.gov.in) ద్వారా నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. సాఫ్ట్‌వేర్ రూపొందించింది. వెబ్ కౌన్సిలింగ్‌కు సంబంధించిన డెమో నిర్వహించినది. ఉపాధ్యాయులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుల కొరకు వెబ్‌సైట్ సందర్శించాలి. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించే నాటికి ఉన్న ఖాళీలు, 8 సంవత్సరములు నిండిన వారి ఖాళీలు, హేతుబద్ధీకరణ ద్వారా వచ్చిన ఖాళీలు మొత్తం జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచుతారు. దరఖాస్తు చేసుకోవటానికి 4 రోజులు గడువు ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న తరువాత దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని మండల విద్యాశాఖాధికారి/ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలి. పిదప అవి సరిగా ఉన్నాయని ధృవీకరించి, జిల్లా విద్యాశాఖాదికారికి అప్‌లోడ్ చేస్తారు. జిల్లా విద్యాశాఖాధికారి దరఖాస్తు, ధృవపత్రాలను మరోసారి పరిశీలించి ధృవీకరించిన తరువాత దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయునికి ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లు కేటాయించబడతాయి. దరఖాస్తు చేయుటకు గడువు పూర్తయిన తర్వాత ఒక రోజులో పాయింట్ల కేటాయింపు పూర్తవుతుంది. ఆ తర్వాత రోజు ప్రాధాన్యత క్రమపు జాబితా వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. ఈ తాత్కాలిక ప్రాధాన్యతా జాబితాపై అభ్యంతరాలున్నచో, అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో పంపించవలెను. అభ్యంతరాలు తెలియచేయుటకురెండు లేదా మూడు రోజుల సమయం ఇస్తారు. అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత తుది ప్రాధాన్యతా క్రమజాబితాను విడుదల చేసి వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు.ఒకటి ప్రాధాన్యతా క్రమజాబితాలో తమ వరుస సంఖ్య కంటే వెనుక ఉన్నవారి పాఠశాలలను కూడా ఎంచుకొనే అవకాశం ఉన్నది. అందువలన మరిన్ని పాఠశాలలను ఎంపిక చేసుకోవచ్చు. కావున దీనిని దృష్టిలో ఉంచుకొని ఆప్షన్‌లు ఇవ్వాలి. కన్ఫర్మ్ చేసుకొన్న తరువాత వెంటనే మీ మొబైల్‌కు ఒక **PASSWARD** వస్తుంది. ఆ పాస్‌వర్డ్‌తో వెబ్‌సైట్‌లోనికి లాగ్‌ఇన్ అయితే మీ కేడర్‌కు సంబంధించిన ఖాళీలు అన్నీ ప్రత్యక్షమవుతాయి. మీకు కావలసిన ఖాళీలను ప్రాధాన్యత క్రమంలో మౌస్ క్లిక్ ద్వారా ఎంపిక చేసుకోవాలి. అంటే ఒక కేడర్‌లో 500 ఖాళీలకు (అన్ని రకాలు కలిపి, దరఖాస్తు చేసుకొని కన్ఫర్మ్ చేసిన వారి ఖాళీలతో సహా) ఉంటే అన్నింటికి ఆప్షన్ ఇవ్వవలసిందే. తప్పనిసరిగా బదిలీ కావలసిన అవసరం లేకున్నా దరఖాస్తు చేసుకొన్నవారు (అంటే 2సం.లు సర్వీసు నిండి 8 సం.లు పూర్తికాని వారు) తమకు అవసరమైన పాఠశాలలను మాత్రమే ఎంపిక చేసుకోవచ్చు. దీనికి గరిష్ట పరిమితి 199 వరకు పెంచే అవకాశం ఉంది. అయితే వీరు ఎన్ని ఆప్షన్‌లు ఇచ్చినా, చివరి ఆప్షన్‌గా **తాము పనిచేస్తున్న పాఠశాలను తప్పనిసరిగా చేర్చాలి**. ఒక ఉపాధ్యాయుడు 5 పాఠశాలలను ఆప్ట్ చేసుకొన్నాడనుకొందాం. 6వ ఆప్షన్‌గా తమ పాఠశాలలను ఎంచుకోవాలి. బదిలీకి అవకాశం లేకపోతే తన పాఠశాలలోనే సురక్షితంగా ఉంటారు.

వెబ్‌లో ఆప్షన్స్ ఇచ్చిన తరువాత వాటిని మార్చుకునేందుకు రెండుసార్లు అవకాశం ఉ ంటుంది. ఎడిట్ ఆప్షన్‌లోకి వెళ్ళి మీ ఆప్షన్స్‌ను మార్చుకోవచ్చును. వెబ్ ఆప్షన్స్ ఇచ్చిన తరువాత 5 రోజులలో బదిలీ ఉత్తర్వులు వెబ్‌సైట్ నుండి తీసుకోవచ్చును. బదిలీ జరిగిన విషయం మొబైల్‌కు మెసేజ్ వస్తుంది.

**దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పంపుట ఎలా?**

aponline లేకా www.cse.ap.gov.in website లో ఉంచిన online బదిలీ దరఖాస్తును అన్‌లైన్‌లో పంపే ముందు, manual copy లో పూరించి, MEO/HM లచే ధ్రువీకరించుకొనాలి. Preferential కు సంబంధించిన ధ్రువపత్రాలు అన్నీ ఉన్నవో లేవో పరిశీలించుకోవాలి. ఒక emplyee ID పై ఒక్కసారి మాత్రమే online లో దరఖాస్తు పంపుకొనవీలుకలదు. ఒక ID తో రెండవసారి పంపుకొనుటకు అవకాశములేదు. కావున చాలా జాగ్రత్తగా అన్ని వివరములతో దరఖాస్తును online లో పంపుకోవాలి. అన్‌లైన్‌లో పంపుకొనేటపుడు అప్పట ఉన్న ఖాళీలను ఎంపిక చేసుకోనవచ్చును. దరఖాస్తు అన్‌లైల్‌లో సమర్పించుకొను చివరి తేదీ తర్వాత మరల option ఇచ్చుకోనవచ్చును. **5/8 సం॥ల నిండని వారు చివరలో తమ పాఠశాలను కూడ వెబ్‌అప్షన్‌గా ఇచ్చుకోవటం మరవద్దు.** 5/8 సం॥ల నిండినవారు తప్పని సరిగా దరఖాస్తు అన్‌లైన్‌లో పంపుకోవాలి. అట్లు పంపుకోలేక పోతే చివరి రోజున అధికారులే బలవంతముగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పంపిస్తారు.

**టీచర్ల హేతుబద్ధీకరణ** (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015) **:**

టీచర్ల హేతుబద్ధీకరణ యు.పి., హైస్కూల్లో ఈ సంవత్సరమునకు లేదు. ప్రాథమిక పాఠశాలలో జి.ఓ. నెం. 55 కు అణుగుణంగా జరుగును. 130 కంటె ఎక్కువ విద్యార్థులు ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు అధనంగా యల్.యఫ్.యల్. పోస్టులు ఇవ్వబడును. విటిలో జి.ఓ. నెం. 39 నుండి 51 ప్రకారం ఉపాధ్యాయులు హేతుబద్ధీకరణ జరుగును.

**బదిలీల తాత్కలిక షెడ్యూల్:** (★ఆర్.సి. నెం. 25 తేది 3-9-2015 ద్వారా తొలగించబడినది)

ఆన్‌లైన్‌లో దరఖాస్తులను పంపుకొనుట (సెప్టెంబర్ 10 నుండి 12 వరకు), దరఖాస్తులను పరిశీలన (సెప్టెంబర్ 11 నుండి 13 వరకు) ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్ల కేటాయింపు జాబితా (సెప్టెంబర్ 14), అభ్యంతరాలు సమర్పణ (సెప్టెంబర్ 15-17 ) అభ్యంతరాల పరిశీలన (సెప్టెంబర్ 19), దరఖాస్తుల కన్‌ఫర్‌మేషన్ (సెప్టెంబర్ 20-21), ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్ల తుదిజాబితా (సెప్టెంబర్ 23) ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్స్ (సెప్టెంబర్ 24 నుండి 25 వరకు), బదిలీ ఉత్తర్వులు (సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 10)

అభినందనలతో

**కూర్పు : సి.వి.యస్.మణి, పి.ఆర్.టి.యు.జిల్లా అధ్యక్షులు, గుంటూరు. సెల్ : 98494 70886.**

Visit us @ www.prtuap.org & www.gunturbadi.com for latest updates